GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 240 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 19-04-2024 | పేజీలు : 4







# పార్లమెంట్‌లో బెస్ట్ ఎంపీ నంబర్ వన్... మన నామ

## ఇదీ మన ఖమ్మం ఎంపీ ప్రొగ్రెస్ రిపోర్ట్



नामा नागेश्वर राव, टीआरएस, खम्मम (तेलंगाना)

ఖమ్మం లోక్‌సభ సభ్యుడిగా రెండు పర్యాయాలు... పదేళ్లపాటు పనిచేసిన నామ నాగేశ్వరరావు దేశంలోనే బెస్ట్ ఆదర్శ ఎంపీగా నంబర్ వన్ స్థానంలో నిలిచారు. ఖమ్మం ఓటర్లు నామను రెండుసార్లు పార్లమెంటుకు పంపించడంతో వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు శ్రమించారు. ఎంపీగా తన పూర్తి కాలాన్ని ఖమ్మం ప్రజల కోసమే వెచ్చించి, పార్లమెంటులో ఖమ్మం ప్రజల సమస్యల వాణిని వినిపించి బెస్ట్ ఎంపీగా నిలిచారు. నిత్యం ఖమ్మం అభివృద్ధి, ఇక్కడి ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే పరమావధిగా సేవలందించిన మన నామ ఎంపీగా పార్లమెంటులో ఖమ్మం, తెలంగాణ వాణిని వినిపించి రికార్డు నెలకొల్పారు. ఖమ్మం ఎంపీ నామ పనితీరులో ఆదర్శంగా నిలిచారని భారత పార్లమెంట్ రికార్డులే సాక్ష్యంగా చెబుతున్నాయి. ఇదీ మన నామ ఘనత.




- 17వ లోక్‌సభ సమావేశాలు 273 రోజులు జరగ్గా ఖమ్మం ఎంపీ, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న నామ 241 రోజుల పాటు హాజరై, పాఠశాలలో బెస్ట్ స్టూడెంటులా పార్లమెంటులో ఉత్తమ ఎంపీ అయి అందరి ప్రశంసలు అందుకున్నారు. నామ పార్లమెంటులో అటెండెన్సు శాతం 88.3 శాతం నమోదైంది.
- ఖమ్మం, తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్లమెంట్‌లో 690 ప్రశ్నలు సంధించిన మన ఎంపీ నామ ఖమ్మం వాణిని ప్రతిధ్వనింప చేశారు. ప్రధాన ప్రజా సమస్యలపై జరిగిన 114 డిబేట్లలో పాల్గొని ప్రజల వాణిని నామ వినిపించారు.
- 15వ లోక్‌సభలో ఖమ్మం ఎంపీగా పార్లమెంటు సమావేశాలకు 86 శాతం హాజరయ్యారు. ఎంపీల సగటు హాజరు శాతం 68 కాగా, నామ 86 శాతం సమావేశాలకు హాజరై ఖమ్మం ప్రజలు తలెత్తుకునేలా సమర్థంగా పనిచేశారు.
- ఖమ్మం ఎంపీగానే కాకుండా తెలుగుదేశం, బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా రెండుసార్లు పనిచేసిన ఘనత నామకు దక్కింది.
- పార్లమెంట్ లైబ్రరీ కమిటీ ఛైర్మన్‌గా మన ఎంపీ నామ గ్రంథాలయాన్ని తీర్చిదిద్దారు. జనరల్ పర్పస్ కమిటీ, లెజిస్లేచర్ సబార్డినేట్, పబ్లిక్ అండర్ టేకింగ్ పార్లమెంటరీ కమిటీల సభ్యుడిగా విశిష్ట సేవలందించారు.

**మే 13వ తేదీన జరగనున్న ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో 'కారు' గుర్తుకే ఓటేసి నామను గెలిపించండి**

మన ఓటు మన తెలంగాణకే
మన ఓటు కారు గుర్తుకే




## ఖమ్మం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేశా : నామ నాగేశ్వరరావు

ఖమ్మం ఓటర్లు ఎంతో ప్రేమ,విశ్వాసం, నమ్మకంతో భారీ మెజారిటీతో నన్ను రెండుసార్లు పార్లమెంటుకు పంపించారు. వారి ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఎంపీగా పదేళ్లపాటు కష్టపడి పనిచేశాను. ఖమ్మం ప్రగతి కోసం పదివేల కోట్ల రూపాయల నిధులు తీసుకురావడంతోపాటు పార్లమెంటులో ఖమ్మం వాణిని వినిపించాను. ఖమ్మం ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమను నేను జీవితంలో మర్చిపోలేను...నా జీవితాంతం ఖమ్మం ప్రగతి, ప్రజల అభ్యున్నతి కోసం అంకితం... నా ఊపిరి ఉన్నంత వరకు ఖమ్మం ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడతానని మనవి చేస్తున్నాను.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి... ఖమ్మం ప్రజల పురోగతి పరమావధిగా పనిచేస్తానని ప్రకటించిన మన నామ నాగేశ్వరరావు పదేళ్ల పార్లమెంట్ ప్రొగ్రెస్ రిపోర్టు చూడండి... ఖమ్మం ప్రజలు గర్వించేలా ఉత్తమ ఎంపీగా సేవలందించిన మన నామను ముచ్చటగా మూడోసారి గెలిపించి, మన ఆకాంక్షలను నిజం చేసుకుందాం



**రండి... కదిలిరండి... నామకు ఓటేసి ఖమ్మం ప్రగతికి పాటుపడదాం**

GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

విలేకరులు కావలెను.

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

సంపుటి : 6 | సంచిక : 240 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 19-04-2024 | పేజీలు : 4

# కార్పొరేట్ విద్య సంస్థల దోపిడీ

**ప్రతీ ఏటా రుసుముల పెంపు**

- ప్లేస్కూల్‌కు రూ.లక్ష..
- ఒకటో తరగతికి రూ.2.5 లక్షలు
- పుస్తకాలు, యూనిఫాంలూ బడిలో కొనాల్సిందే
- యాజమాన్యాల ఇష్టారాజ్యం
- విద్య శాఖలో భోజ్యాలు

**టీ మీడియా, ఏప్రిల్ 18, హైదరాబాద్ బ్యూరో :**

ఇంకా నూతన విద్య సంత్యరం ప్రారంభం కాలేదు. అప్పుడే అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయి.కార్పొరేట్ విద్య సంస్థ లను మంధలించే పరిస్థితి లేదు. విద్య శాఖ లొ ఉన్న కొంతమంది భోజ్యం గాళ్ళు కార్పొరేట్ దోపిడీ దార్లకు సహాయం చేస్తూ అందుకు ఆర్థిక ప్రతిఫలం పొందు తున్న రు. ఖమ్మం నగరం మామిళ్ల గూడెం లొ ఉన్న బాస్యం కార్పొరేట్ స్కూల్ ప్రవైట్ పురాతన భవనం లొ నడుస్తుంది. అనుమతి లేకుండ రెసిడెన్సీ స్కూల్ నడుపుతన్న రు. ఈ స్కూల్ కాం పౌండ్ కొంత కూలింది. మరికొంత కూలే దసలో ఉంది. శ్రీ చైతన్య స్కూల్ అపార్ట్ మెంట్ లొ నడుస్తోంది. ఇటువంటి వి అనేకం ఉన్నాయి.

హైదరాబాద్ ఉప్పల్‌లో చిరుద్యోగి ఆనంద్ తన కుమార్తెను ప్లేస్కూల్‌లో చేర్పించడానికి వెళ్లారు. నెలకు రూ.4 వేల చొప్పున సంవత్సరానికి రూ.48 వేల రుసుముతో పాటు యూనిఫాం, బూట్లు, బెల్టు, టై, ఇతరత్రా సామగ్రి కోసం రూ.12 వేలు కలిపి మొత్తం రూ.60 వేలు చెల్లించాలని యాజమాన్యం సూచించింది.లి

హైదరాబాద్ కోకాపేటలో హరినాథ్ తన కుమారుడిని ఓ కార్పొరేట్ పాఠశాలలో ఒకటో తరగతిలో చేర్పించేందుకు యాజమాన్యాన్ని సంప్రదించగా.. రూ.లక్షన్నర ఫీజుతో పాటు ఇతరత్రా రుసుములు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

వరంగల్‌లో కుమార్ తన కుమారుడిని మూడో తరగతిలో చేర్పించడానికి ఓ కార్పొరేట్ పాఠశాలకు వెళ్లారు. రూ.లక్ష డొనేషన్‌తో పాటు నెలకు రూ.8 వేల రుసుము, ఇతరత్రా ఛార్జీలు కలిపి మొత్తం రూ. రూ.2.5 లక్షలు అడిగారు. రంగారెడ్డి జిల్లాలోని ఒక అంతర్జాతీయ పాఠశాలలో ఈ ఏడాది 4వ తరగతికి రూ.2.60 లక్షల రుసుము ఉంది. వచ్చే సంవత్సరంఐదో తరగతిలో రూ.3.12 లక్షల

మిగతా 2 లో



## కమలంపై..
# రాజవంశీయుల గుస్సా

- నిరుద్యోగం, ధరల పెరుగుదలే 'ఇండియా ప్రచారాస్త్రాలు
- రామాలయమే కమలం ఎజెండా
- మధ్యప్రదేశ్‌లో నాలుగు దశల్లో ఎన్నికలు

**టీ మీడియా, ఏప్రిల్ 18,న్యూఢిల్లీ బ్యూరో :**

దేశంలో హిందీ రాష్ట్రాల్లో మధ్యప్రదేశ్ ఒకటి. ఈ రాష్ట్రంలో 29 లోక్‌సభ స్థానాలున్నాయి. అందులో పది ఎస్సి, ఎస్టి రిజర్వుడు స్థానాలు కాగా, 19 జనరల్ కేటగిరి స్థానాలు. రాష్ట్రంలో మొదటి నాలుగు విడతల్లో ఎన్నికలు జరుగుతాయి. మధ్యప్రదేశ్‌లో తొలి విడతలో ఆరు స్థానాల్లో పోలింగ్ జరగనుంది. ఈ విడతలో 88 మంది బరిలో ఉన్నారు. ఈ నెల 19న పోలింగ్ జరగనుంది. రెండో విడతలో ఏడు స్థానాలకు ఏప్రిల్ 26న, మూడో విడతలో ఎనిమిది స్థానాలకు మే 7న, నాలుగో విడతలో ఎనిమిది స్థానాలకు మే 13న పోలింగ్ జరగనుంది.

### ఎన్నికలకు సిద్ధమైన కాంగ్రెస్

2018 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గెలిచిన కాంగ్రెస్, చిన్న పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే ఆరు నెలల్లో జరిగిన 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డీలా పడింది. 29 స్థానాల్లో కేవలం ఒక స్థానాన్నే గెలుచుకుంది. ఆ తరువాత లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చెందింది. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత జ్యోతిరాధిత్య సింధియా 2020 మార్చిలోనే 21 మంది ఎమ్మెల్యేలతో తిరుగుబాటు చేశారు. దీంతో కమల్ నాథ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోయింది. వెంటనే సింధియా బిజెపిలో చేరడంతో కాంగ్రెస్‌లో సంక్షోభం నెలకొంది. బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయింది. సింధియాకు రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి కేంద్ర మంత్రిని చేశారు. అలాగే రాష్ట్రంలో సింధియా వర్గం ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చారు. అయితే ఇటీవలి 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కాంగ్రెస్‌లో స్తబ్దత నెలకొంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్ బిజెపిలో చేరుతారనే చర్చతో మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొంది. అయితే చివరికి ఆయన వెనక్కి తగ్గడంతో కథ సుఖాంతం అయింది. ఇప్పుడు కాంగ్రెస్ పూర్తిగా కోలుకుని ఎన్నికల యుద్ధానికి సిద్ధమైంది.

### బిజెపిలో అసంతృప్తి రాగాలు

బిజెపిలో అసంతృప్తి రాగాలు రోజు రోజుకి పెరుగుతున్నాయి. పార్టీ నేతలు, ఎంపిలు తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సారథ్యంలో బిజెపి అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లింది. అయితే ఎన్నికల్లో గెలిచిన తరువాత ఆయనను పక్కపెట్టి, మోహన్ యాదవ్ ను ముఖ్యమంత్రిని చేశారు. దీంతో శివరాజ్ సింగ్ చౌహాన్ అసంతృప్తిగా ఉన్నారు. అయితే ఆయన రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటానని, జాతీయ రాజకీయాలకు వెళ్లనని ప్రకటించారు. బిజెపి ఆయనకు ఎంపి టిక్కెట్టు ఇచ్చి రాష్ట్రంలో లేకుండా చేయాలని చూస్తోంది. అలాగే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి భోపాల్ ఎంపి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ కి ఆ పార్టీ టిక్కెట్టు నిరాకరించింది. దీంతో ఆమె ఆగ్రహం వెళ్లగక్కారు. కెపి యాదవ్ (గుణ), రాజ్‌బహదూర్ సింగ్ (సాగర్), జెఎస్ దామోర్ (రత్లాం), రమాకాంత్ భార్గవ (విదిషా), వివేక్ షెజ్వాల్కర్ (గ్వాలియర్)లకు కూడా బిజెపి టిక్కెట్లు ఇవ్వలేదు. వీరంతా బిజెపిపై తీవ్ర అసహనంతో ఉన్నారు.

### ఎవరెన్ని స్థానాల్లో పోటీ ?

గత ఎన్నికల్లో బిజెపి 28 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ ఒక్క స్థానానికే పరిమితం అయింది. ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి 29 స్థానాల్లో పోటీ చేయగా, ఇండియా ఫోరంలో భాగంగా కాంగ్రెస్ 28, ఎస్పి 1 స్థానంలో పోటీ చేస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో ఒబిసిలు 50 శాతం, ఎస్టీలు 20 శాతం, ఎస్సిలు 15 శాతం,

అగ్రవర్ణాలు 15 శాతం ఉన్నారు. ముస్లీంలు 7 శాతం ఉన్నారు.

### రామాలయం... నిరుద్యోగ సమస్య

బిజెపి రామమందిరం అంశాన్ని నమ్ముకుంది. కాంగ్రెస్ నిరుద్యోగం, ధరలు పెరుగుదల అంశాలపై ఫోకస్ పెట్టి ప్రచారం చేస్తోంది. యువత అసహనంతో ఉన్నారు. దీన్ని సానుకూలంగా మార్చుకునేందుకు ఇండియా ఫోరం పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. అందుకే ఉద్యోగ నియామకాలు, సాయుధ దళాల్లో అగ్నిపథ్ రద్దు, కులగణన వంటి అంశాలను ప్రచారాస్త్రాలుగా కాంగ్రెస్ చేసుకుంది.

### భార్యాభర్తలే ప్రత్యర్థులు

భార్య కాంగ్రెస్ తరపున, భర్త బిఎస్‌పి తరపున పోటీ చేస్తున్నారు. కంకర్ ముంజారే, అనుభా ముంజరే భార్యాభర్తలు. భార్య అనుభ గతేడాది నవంబర్‌లో మధ్యప్రదేశ్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి బిజెపి అభ్యర్థి గౌరీశంకర్ బైసన్‌పై విజయం సాధించారు. అనుభ భర్త కంకర్ ముంజారే ఓ మాజీ ఎమ్మెల్యే, ఎంపి కూడా. ప్రస్తుతం ఈయన బిఎస్‌పిలో ఉన్నారు. వచ్చే లోక్?సభ ఎన్నికల్లో కంకర్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఎన్నికలు ముగిసేవరకు ఒకే ఇంట్లో ఉండకూడదని నిర్ణయించుకున్నారు. ఆ మేరకు ఇంటిని వీడి బయటకొచ్చేశారు. ప్రస్తుతం ఆయన జిల్లాలోని ఓ డ్యామ్ సమీపంలో పూరిగుడిసెను ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్నారు. ఇక్కడి నుంచే తన ప్రచార కార్యక్రమాలను చక్కబెడుతున్నారు. ఇక ఏప్రిల్ 19న పోలింగ్ ముగిసిన రోజే తిరిగి ఇంటికెళ్తానని ఆయన చెబుతున్నారు. భర్త కంకర్ ముంజరే నిర్ణయం బాధాకరమని ఎమ్మెల్యే అనుభ అన్నారు.



# కార్పొరేట్ విద్య సంస్థల దోపిడీ

(మొదటిపేజీ తరువాయి..)

రుసుములు చెల్లించాలని తల్లిదండ్రులకు యాజమాన్యం సందేశం పంపింది.

ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో రుసుములు ఆకాశాన్నంటుతున్నాయి. ప్లేస్కూల్, ఎల్‌కేజీ, యూకేజీ, మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు.. డొనేషన్లు, అభివృద్ధి ఛార్జీలు, రుసుములతో పాటు పుస్తకాలు, దుస్తులు, బూట్లు, బెల్టుల పేరిట తల్లిదండ్రుల జేబులకు భారీగా చిల్లులు పెడుతున్నాయి. తమ పాఠశాలకు ఉన్న డిమాండ్‌ను బట్టి ఫీజులను ఇష్టారాజ్యంగా పెంచుతున్నాయి. ప్రభుత్వపరంగా రుసుముల నియంత్రణ లేకపోవడం వాటికి అనువుగా మారింది. 2024-25 విద్యాసంవత్సరానికి కొన్ని పాఠశాలలు ఏకంగా 25 శాతం వరకు ఫీజులు పెంచేశాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో పాటు నగరాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. నగరాల్లోని పలు కార్పొరేట్ పాఠశాలలు 40-50 శాతం పెంచాయి.




### నిర్ణీత ప్రాతిపదిక లేకుండానే.

పాఠశాలల్లో ఏటా రుసుముల పెంపు ఆనవాయితీగా మారింది. నిర్ణీత ప్రాతిపదిక ఏమీ లేకుండానే 15 నుంచి 20 శాతం వరకు పెంచేస్తున్నాయి. కరోనా తర్వాతి సంవత్సరంలోనూ పెంపుదల ఆగలేదు. డిమాండ్ ఉన్న పాఠశాలలు మెరిట్ ఉన్న విద్యార్థులకే సీట్లు ఇస్తామని చెబుతున్నా.. అవీ భారీగా డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. మరోవైపు యూనిఫాంలు, పుస్తకాలు, బ్యాగుల ధరలను పెంచేస్తున్నాయి. రూ.200కి లభించే చిన్నారుల బూట్లకు రూ.500 నుంచి రూ.1,000, మూడు జతల యూనిఫాంకు రూ.3 వేలు, బెల్టుకు రూ.300, టైకి రూ.300 చొప్పున ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. వీటిని బయట కొనుగోలు చేస్తామని తల్లిదండ్రులు వేడుకుంటున్నా ససేమిరా అంటున్నాయి. తాము ప్రత్యేకంగా తయారు చేయించామని, తమ పాఠశాల చిహ్నం ఉన్నందువల్ల ఇక్కడే కొనాలని కరాఖండిగా చెబుతున్నాయి. పుస్తకాలను సైతం బయటి మార్కెట్లో కొనడానికి ఒప్పుకోవడం లేదు. తాము చెప్పిన ముద్రణా సంస్థల పుస్తకాలనే కొనాలంటున్నాయి. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఒక పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థుల నుంచి పుస్తకాల కోసం రూ.10 వేలు వసూలు చేస్తున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. రుసుముల పెంపుతో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు పెనుభారం పడుతోంది. కొందరు అప్పులు చేసి మరీ పిల్లల ఫీజులు చెల్లిస్తున్నారు. గత మూడేళ్లుగా తన జీతం ఏమాత్రం పెరగలేదని, పాఠశాల రుసుములు మాత్రం 60 శాతం పెరిగాయని మంచిర్యాలకు చెందిన చిరుద్యోగి మహేందర్ వాపోయారు.

### కార్యరూపం దాల్చని సిఫారసులు..

ప్రైవేటు పాఠశాలల్లో రుసుముల పెంపుదలపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం యాజమాన్యాలకు వరంగా మారింది. భారీ రుసుములపై తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పాఠశాలల రుసుముల నియంత్రణ చట్టాన్ని తేవాలని 2022 జనవరి 17వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. 11 మంది మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. అది పలు సిఫారసులు చేసినా కార్యరూపం దాల్చలేదు.లి

### నియం యంత్రణకు నిర్దిష్ట విధానంపై దృష్టి

ప్రైవేటు పాఠశాలల్లో రుసుములు ప్రతిఏటా పెరుగుతున్న మాట వాస్తవమే. అది సహేతుకం కాదు. రుసుములు భారమైనా తల్లిదండ్రులు వాటిల్లో చేర్పించేందుకు మొగ్గు చూపుతుండటం వల్లే ఈ సమస్య వస్తోంది. ఇప్పటివరకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రుసుముల నియంత్రణకు నిర్దిష్ట విధానం లేదు. మంత్రివర్గ ఉపసంఘం గతంలో పలు సిఫారసులు చేసింది. వాటిని పరిశీలించి, ప్రభుత్వస్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.బుర్రా వెంకటేశం, తెలంగాణ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి.

# నోటు కేసు మరోసారి వాయిదా

- తదుపరి విచారణ జూలై 24

**టి మీడియా,ఏప్రిల్ 18,ఢిల్లీ :**



సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. ఓటుకు నోటు వ్యవహారంపై సీబీఐ విచారణ చేపట్టాలన్న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్ పై సుప్రీంకోర్టువిచారణ జరిపింది. వేసవి సెలవుల అనంతరం కేసు విచారణ చేపడతామని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ధర్మాసనం పేర్కొంది. దీంతో తదుపరి విచారణను జులై 24వ తేదీకి వాయిదా వేసింది. అయితే, ఈ కేసులో చట్టానికి సంబంధించి అనేక అంశాలు ముడిపడి ఉన్నాయని, రెండు వారాల్లో కేసుతో ముడిపడి ఉన్న చట్టపరమైన అంశాలతో కూడిన వివరాలను అందించేందుకు సమయం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది.రెండు వారాల తర్వాత సుప్రీంకోర్టుకు వేసవి సెలవులు వస్తున్నాయని, కేసు విచారణ పూర్తిస్థాయిలో జరగటానికి అవకాశం లేదు కాబట్టి సెలవులు అనంతరం విచారణకు తీసుకోవాలని చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్ర కోర్టును కోరారు. 2015లో జరిగిన వ్యవహారం ఇది.. ఏళ్ల తరబడి కేసు పెండింగ్ లో ఉంటుంది. ప్రతిసారి ఏదో ఒక సాకుతో కేసు విచారణ పడుతూ వస్తోంది. విచారణను త్వరితగతిన చేపట్టాలని ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపు సీనియర్ న్యాయవాది బసంత్ కోరారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాదులు, చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలను పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు విచారణను వాయిదా వేసింది. కేసుల విచారణలో వాయిదాలు కోరడం సహజం.. అదివేరే కేసుల్లో మీకుకూడా వర్తిస్తుందని బసంత్ కు జస్టిస్ ఎంఎం సుందరేష్ వివరించారు. ఇన్ని సంవత్సరాలు ఆగిన విచారణ రెండు వారాలతో ఏమీ మారిపోదు కాబట్టి.. వేసవి సెలవుల తర్వాత విచారణకు తీసుకుంటామని ధర్మాసనం పేర్కొంది.జూలై చివరి వారంలో విచారణ చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎవరు ఏఏ అంశాలపై లిఖితపూర్వకంగా ఇవ్వాలనుకుంటున్నారో వాటన్నింటిని అందించాలని, జూలై 24 తరువాత వాయిదాలు కోరవద్దని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు జూలై 24కి వాదాయి వేసింది.

## ఢిల్లీ వారధి వంశి చందర్ రెడ్డి సారధి

**టీ మీడియా, ఏప్రిల్ 18, వనపర్తి బ్యూరో:**



ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రం కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఎండి రహమతుల్లా, ఏప్రిల్ 19 శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గా శ్రీ చల్లా వంశీచందర్ రెడ్డి గారు పాలమూరు నుంచి నామినేషన్ వేయనున్నారు కావున ఈ శుభ సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి మరియు ర్యాలీ కార్నర్ మీటింగ్లో మన అభిమాన నాయకులు, పాలమూరు ముద్దుబిడ్డ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనే ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ ప్రజలు,కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా పిలుపునిచ్చారు

## మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్

**టీ మీడియా, ఏప్రిల్ 18, వనపర్తి బ్యూరో:**




ఆత్మకూరు పట్టణ కేంద్రంలో మహిళ కాంగ్రెస్ మండల నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి గారు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహిళా కార్యకర్తలకు పిలుపునిచ్చారు, పార్లమెంట్ అభ్యర్థి అయిన శ్రీ చల్లా వంశీచందర్ రెడ్డి గారి గెలుపుకై మహిళ కాంగ్రెస్ కార్యకర్తలు తమ వంతు ప్రచారం చేస్తున్నామని,పాలమూరు నుండి వంశి గారు గెలవడం ఖాయమని,తమ మేనిఫెస్టో ఉన్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు,ప్రత్యేకంగా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీయే, అన్ని విధాలుగా మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ మహిళా సంక్షేమానికి తోడ్పడుతున్నట్లు ఆమె తెలియజేశారు.

## అన్నదానం చేసిన వ్యాపారవేత్త

**టి మీడియా,ఏప్రిల్ 18,రామగుండం:**



గోదావరిఖనిలోని కళ్యాణ్ నగర్ లో గల విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ భవనం పునః ప్రారంభం సందర్భంగా గురువారం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రముఖ వ్యాపారవేత్త భీమోజుల నాగలక్ష్మి తిరుపతి చారి దంపతులు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులు చెన్నోజు నారాయణ చారి మాట్లాడుతూ అన్నదానం కార్యక్రమానికి సహకరించిన శ్రీమతి శ్రీ భీమోజుల నాగలక్ష్మి తిరుపతి చారి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెన్నోజు నారాయణ చారి,ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపెల్లి శ్రీనివాస్ చారి,తదితరులు పాల్గొనడం జరిగింది.



## రాంపురం గ్రామంలో వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి

**టీ మీడియా, ఏప్రిల్ 18, వనపర్తి బ్యూరో :**

పెబ్బేరు మండల కేంద్రంలోని రాంపురం గ్రామానికి చెందిన పెద్దకోల్లం చిన్న కుమారుడు కతాల్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్రాములు యాదవ్,కౌన్సిలర్ సువర్ణ వెంకట్రరాములు యాదవ్, తోమలపల్లి కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పబ్బ విజయవర్ధన్ గౌడ్,గుర్రంగడ్డ రాజ్ రెడ్డి,రాంపురం ఈశ్వర్ రెడ్డి,పాతపల్లి చంద్రశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ అన్న కొడుకుపై మరో కేసు

**టీ మీడియా, ఏప్రిల్ 18, హైదరాబాద్:**



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న కొడుకు కన్నారావుపై బంజారాహిల్స్ పోలీసులు మరో కేసు నమోదు చేశారు. తనను బెదిరించి డబ్బులు లాక్కున్నారంటూ ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కన్నారావుతో పాటు మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని చెప్పారు. బాధితుడు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఓ సమస్య పరిష్కారం కోసం అప్పట్లో కన్నారావును ఆశ్రయించినట్లు సాఫ్ట్ వేర్ ఉద్యోగి విజయవర్ధన్ చెప్పారు. అయితే, తన వద్ద భారీగా నగలు, నగదు ఉన్నాయని నందిని అనే మహిళ ద్వారా కన్నారావుకు తెలిసిందన్నారు. దీంతో తనను గెస్ట్ హౌస్ లో నిర్బంధించి, డబ్బుల కోసం దాడి చేశారని ఆరోపించారు. పోలీస్ అధికారి భుజంగరావు, ఏసీపీ కట్టా సాంబయ్య తెలుసని, డబ్బులు ఇవ్వకుంటే జైలుకు పంపిస్తానని కన్నారావు బెదిరించినట్లు విజయవర్ధన్ వాపోయారు. దీంతో చేసేదేంలేక రూ.60 లక్షల నగదు, 97 తులాల బంగారు నగలను కన్నారావుకు అప్పగించినట్లు తెలిపారు. ఈ విషయంపై తాజాగా బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు విజయవర్ధన్ పేర్కొన్నారు. విజయవర్ధన్ ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు.. కన్నారావు, నందినితో పాటు మొత్తం ఐదుగురిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. కాగా, మాజీ సీఎం కేసీఆర్ అన్న కొడుకు కన్నారావుపై మన్నెగూడ భూవివాదంలో ఇప్పటికే కేసు నమోదైంది. ఈ కేసులో పోలీసులు కన్నారావును అరెస్టు చేసి జైలుకు పంపించారు.

## మెడికల్ గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం

**టీ మీడియా, ఏప్రిల్ 18, విజయవాడ :**

విజయవాడ బందర్ రోడ్‌లోని కేడీసీసీ బ్యాంక్ సమీపంలో గల మెడికల్ గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన సిబ్బంది ప్రాణ భయంతో పరుగులు తీశారు. భారీగా పొగ కమ్మేయటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు.వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఫైరింజన్లతో మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం సంభవించిందని స్థానికులు చెబుతున్నారు. ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# మిషనరీ స్కూల్ పై దాడి

**టీ మీడియా, ఏప్రిల్ 18, మంచిర్యాల :**



తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలో ఉన్న ఓ మిషనరీ స్కూల్ పై పలు హిందూ సంఘాలకు చెందిన కొందరు యువకులు దాడి చేశారు. స్కూల్ యూనిఫాంలో రాకుండా మతపరమైన దుస్తుల్లో ఎందుకు వచ్చారంటూ కొందరు విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రశ్నించడంతో ఈ దాడి జరిగింది. స్కూల్లోకి చొరబడిన ఓ గుంపు అక్కడి వస్తువులను పగలగొట్టడంతోపాటు సిబ్బందిపై చేయి చేసుకుంది. ఈ ఘటనపై విద్యార్థులు, తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదైంది. హైదరాబాద్ కు సుమారు 250 కి.మీ. దూరంలోని మంచిర్యాల జిల్లాలో ఉన్న కన్నెపల్లి గ్రామంలో మదర్ థెరీసా హైస్కూల్ ఉంది. కేరళకు చెందిన జైమన్ జోసెఫ్ ఇక్కడ ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. రెండు రోజుల కిందట కొందరు విద్యార్థులు స్కూల్ యూనిఫాం బదులు కాషాయ దుస్తుల్లో స్కూల్ కు వచ్చారు. ఈ దుస్తులు ఎందుకు వేసుకొచ్చారని ప్రిన్సిపాల్ ప్రశ్నించగా 21 రోజుల హనుమాన్ దీక్ష కోసం వేసుకొచ్చామని వారు బదులిచ్చారు. దీంతో తల్లిదండ్రులను పిలుచుకొస్తే దీనిపై మాట్లాడతానని ప్రిన్సిపాల్ విద్యార్థులకు చెప్పారు. అయితే ఇందుకు సంబంధించిన వీడియోను కొందరు సోషల్ మీడియాలో పోస్టు చేయడంతోపాటు స్కూల్లోకి విద్యార్థులు కాషాయ దుస్తులు వేసుకొని రావడానికి ప్రిన్సిపాల్ ఒప్పుకోవట్లేదని కామెంట్ పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న హిందూ సంఘాలు స్కూల్ పై దాడి చేశాయి. కాషాయ దుస్తులు ధరించిన కొందరు యువకులు జై శ్రీరాం నినాదాలు చేస్తూ కిటికీ అద్దాలను పగలగొట్టారు. దాడి చేయొద్దని టీచర్లు చేతులు జోడించి మొక్కినా వారు వినలేదు. కొందరు యువకులు ప్రిన్సిపాల్ ను చుట్టుముట్టి ఆయనపై దాడి చేశారు. ఆయన నుదుటిపై బలవంతంగా తిలకం దిద్దారు. స్కూల్ యాజమాన్యం క్షమాపణ చెప్పాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. స్కూల్లోని మదర్ థెరీసా విగ్రహంపై రాళ్లు రువ్వడం ఓ వీడియోలో కనిపించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు మత విశ్వాసాలను దెబ్బతీయడం, మతప్రాతిపదికన వివిధ వర్గాల మధ్య చిచ్చుపెట్టడం వంటి సెక్షన్ల కింద స్కూల్ ప్రిన్సిపాల్, మరొకరిపై కేసు నమోదు చేశారు.

## డిప్యూటీ తహశీల్దార్ చెంప ఛెల్లుమనిపించిన మహిళ

**టీ మీడియా, ఏప్రిల్ 18, సంగారెడ్డి :**




అసభ్యంగా ప్రవర్తిస్తున్న డిప్యూటీ తహశీల్దార్‌ని ఓ మహిళ చెంప ఛెల్లుమనిపించిన ఘటన నారాయణఖేడ్ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే..నారాయణఖేడ్ పట్టణంలోని ఓ ఇంట్లో డిప్యూటీ తహశీల్దార్ నివాసముంటున్నాడు. అయితే పక్క పోర్షన్‌లో నివాసముంటున్న ఓ మహిళ పట్ల డిప్యూటీ తహశీల్దార్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నాడు. అంతేకాకుండా ఫోన్‌లో వీడియోలు, ఫొటోలు తీసి వేధిస్తున్నాడని బాధిత మహిళ వాపోయింది. డిప్యూటీ తహశీల్దార్ వేధింపులు భరించలేని ఆమె అతని చెంప ఛెల్లుమనిపించింది. అనంతరం తన భర్తకు సమాచారం ఇచ్చింది. డిప్యూటీ తహశీల్దార్‌పై బాధితురాలి భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## చేతి బోర్‌కు మరమ్మత్తులు చేయించిన కార్పొరేటర్

**టీ మీడియా, ఏప్రిల్18, గోదావరిఖని ప్రతినిధి:**




రామగుండం కార్పొరేషన్ పరిధి 45వ డివిజన్ లోని ఎండాకాలం దృష్ట్యా నీటి సమస్య ఏర్పడిందని, చేతి బోర్వెల్ పంపులను మరమ్మతులు చేయించాలని గురువారం డివిజన్ ప్రజలు కార్పొరేటర్ కొమ్ము వేణు దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత మున్సిపల్ ఏఈ తో మాట్లాడి నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. వెంటనే అధికారులు స్పందించి మున్సిపల్ సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరించారని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కరించడంలో సహకరించినటువంటి మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ప్రజల పక్షాన కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

- రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నా రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 18, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నా రెడ్డి చేతుల మీదుగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీస అధ్యక్షులు శ్రీరంగాపురం జడ్పిటిసి శ్రీ రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బహుజన రమేష్ వెంట 30 మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. నాగమ్మ, గోపాలు, బిసమ్మ, చిన్న చంద్రయ్య, జమ్మనగాని, రామస్వామి, జమున, నరసింహ, నాగమ్మ, కృష్ణయ్య, ట్రాక్టర్, బీసన్న,జమ్మన్న రాములు,భగవంతు, ఆంజనేయులు, సురేష్, ధర్మరాజు, ఈశ్వర్, శ్రీను, అనంతపురం కురుమన్న,జల్లపురం అబ్బులు, రంగస్వామి, జమపల్లి జ్యోతి,జల్లపురం బొక్కలమ్మ,నిర్మల,బీసమ్మగారి సుగుణమ్మ, లక్ష్మి, జమ్మన్న, శాంతమ్మ,మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకుల వెంకట్రాములు యాదవ్, శ్రీరంగాపురం వార్డ్ మెంబర్ మద్దిలేటి, శ్రీరంగాపూర్ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పి శ్రీనివాసులు పాల్గొన్నారు.



## గురువే సమాజానికి నిజమైన మార్గదర్శకుడు

- పదవీ విరమణ సమావేశంలో మండల విద్యాధికారి జయశంకర్

**టీ మీడియా, ఏప్రిల్ 18, వనపర్తి బ్యూరో :**

మనిగిళ్ళలో నేడు గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు సురేంద్రనాథ్ యొక్క పదవీ విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పి శంకర్ గౌడ్ మాట్లాడుతూ 26 సంవత్సరాల పాటు గణిత ఉపాధ్యాయునిగా సురేంద్రనాథ్ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చి మార్గదర్శిల నిలిచారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఎంతమంది చిన్నారుల ఆదరాభిమానాలు పొందడం సురేంద్ర నాథ్ అదృష్టమని ఎంఈఓ జయశంకర్ పేర్కొన్నారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసిపోయి పాఠం చెప్పడం వలన సత్ఫలితాలు వస్తాయని దాన్నే తాను ఆచరించానని పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు సురేంద్రనాథ్ తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన సురేంద్రనాథ్ అన్నయ్య గోపాల్ మాట్లాడుతూ రామలక్ష్మణుల వలె తాము కలిసి ఉండడం తమ అదృష్టమని, కుటుంబ బాంధవ్యాలకు అందరూ విలువ ఇస్తే సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. తమ ఆటపాటల ద్వారా గురుభక్తిని చాటారు. పదవి విరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమేనని సురేంద్రనాథ్ లాంటి వ్యక్తులు నిత్యం సమాజంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల ఎంఈఓ జయశంకర్ , బలిజపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంజులత, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మహానంది, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రవి కుమార్ రెడ్డి ,శివయ్య, శ్రీనివాస గౌడ్, రణదీవ్, జగదీష్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు గౌడ్, విష్ణువర్ధన్, నాగేశ్వరమ్మ, చంద్రకళ, విజయ్ కుమార్ ,శ్రీరాములు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, సురేంద్రనాథ్ కుటుంబ సభ్యులు రమాదేవి, శ్రీధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.


## మహిళ మోర్చా ఇన్చార్జిగా సోమారపు లావణ్య.

**టీ మీడియా, ఏప్రిల్18, గోదావరిఖనిప్రతినిది :**



బిజెపి పెద్దపల్లి మహిళా మోర్చా పార్లమెంటు ఇన్చార్జిగా సోమవారపు లావణ్యను నియమిస్తూ అధిష్టానం గురువారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ మహిళా మోర్చా ఇన్చార్జిగా నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, ప్రదీప్ కుమార్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చి నన్ను నియమించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో పార్టీ గెలుపు కోసం సాయ శక్తుల కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## తొలి రోజు నాలుగు నామినేషన్లు స్వీకరణ..



**టీ మీడియా, ఏప్రిల్ 18, పెద్దపల్లి:**
పార్లమెంటు నియోజకవర్గంలో తొలి రోజు 4 నామినేషన్లు స్వీకరించినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థులు దూడ మహిపాల్, దుర్గం రాజ్ కుమార్, నూకల నవీన్ , అక్కపాక తిరుపతి లు తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## పెట్రోల్ బంక్ లో అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన



**టీ మీడియా, ఏప్రిల్ 18, పెద్దపల్లి:**
పట్టణంలో ఉన్న పలు పెట్రోల్ బంక్ లలో గురువారం ఉదయం అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ పెద్దపల్లి అగ్ని మాపక అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వి.ఎల్.జి మల్లేశం, విజయలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్, శ్రీ రాజరాజేశ్వర ఫిల్లింగ్ స్టేషన్, జకోటియా ఫిల్లింగ్ స్టేషన్ నందు అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ సిస్టమ్ ను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన నిర్వహించడం జరిగింది. పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగిందనీ తెలిపారు. పెట్రోల్ పంపులలో పనిచేసే సిబ్బందికి ఫైర్ ఎక్స్టింగిషర్లు ఎలా వాడాలో పూర్తిగా తెలిసి ఉండాలని, దీనికి సంబంధించి యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ మహేందర్ రెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ జి.శ్రీనివాస్ , పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక సిబ్బంది శ్రావణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, హోమ్ గార్డు ఎండి. అజ్జు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 18, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో ప్యార్సాని రాజేష్ వివాహ వేడుకలో వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. అనంతరం పెద్దగూడెం తండాలో రవి నాయక్ చెల్లెలి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. పెద్దగూడెం తండాలో ఆహ్వానం మేరకు వివాహ వేడుకలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

## నివాళులు అర్పించడం ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 18, వనపర్తి బ్యూరో :**
పెద్దమందడి మండలంలో రమాదేవి ప్రథమ వర్ధంతి లో ఏఐసిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొని నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సత్య రెడ్డి, రోహిత్, దిలీప్, అక్షయ్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఐటిఐ కాలేజీని సందర్శించిన చిన్నారెడ్డి




**టీ మీడియా, ఏప్రిల్ 18, వనపర్తి బ్యూరో :**
రాజాపేట దగ్గర ఉన్న ఐటిఐ కాలేజీ ని చిన్నారెడ్డి గురువారం సందర్శించడం జరిగింది. అక్కడ ఉన్న కాలేజీ సిబ్బందితో కాలేజీ కి సంబందించిన వివరాలను అడిగి తెలుసుకొని మాట్లాడటం జరిగింది. ఇటీవల జరిగిన నూతన భవనాల నిర్మాణాల సర్వే కి సంబందించిన వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్యుఐ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**టీ మీడియా ఏప్రిల్ 18:ఎండపల్లి:**
గ్రామం మండల కేంద్రంలో ముదిరాజుల పెద్దమ్మ పట్నాలు జాతర సందర్భంగా తొలిరోజు పోచమ్మ బోనాలు అంగరంగ వైభోగంగా దప్పు చప్పుళ్లతో, పంబాల పోతారాజు ల ఆట పాటలతో పోచమ్మ తల్లి కి నైవేద్యలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు రాయిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మా కుల దైవం అయిన పెద్దమ్మ తల్లి పట్నాలకు ఐదు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఈ పట్నాల కార్యక్రమంలొ తొలిరోజు ముక్కోటి దేవతలకు ముందు పోచమ్మ తల్లి కాబట్టి మొట్ట మొదలు పోచమ్మ బోనాలు సమర్పించుకొని,తరువాత పెద్దమ్మ తల్లి జోగు కార్యక్రమం,మరుసటి రోజు పెద్దమ్మతల్లి బోనాలు పట్నాల కార్యక్రమం ఉంటుందని బంధు మిత్రులతో సందడిగా అమ్మవారి మొక్కలు చెల్లించు కుంటామని అన్నారుఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు చంద్రయ్య,దాసరి కొమురయ్య మర్రి భూమయ్య,రాయిల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ సెమీ ఫైనల్ మ్యాచ్ నీ ప్రారంభించిన సి.జే.ఆర్



**టీ మీడియా, ఏప్రిల్ 18, చిన్నంబావి:**
మండలం వెలగొండ గ్రామం లో శ్రీరామనవమి సందర్బంగా ఓ పెన్ టు ఆల్ కబడ్డీ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వర్ రావు, పాల్గొని కబడ్డీ టోర్నమెంట్ లో భాగంగా నాగర్ కర్నూల్ %ం% తిమ్మాజిపేట్ సెమీ ఫైనల్ -1 మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించారు. ఇరు జట్ల సభ్యులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడాడం ద్వారా ఆరోగ్యం ఆహ్లాదకరం గా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో వెలగొండ మాజీ సర్పంచ్ నాగరాజు,కాంగ్రెస్ నాయకులు నరేందర్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బి ఫామ్స్ అందజేసిన కెసిఆర్

- ప్రచార రూట్ మ్యాప్ ఖరారు
- ఇక ఎన్నికల ప్రచారం షురూ
- ఉదయం పొలం బాట.. సాయంత్రంరోడ్ షోలు




**టీ మీడియా, ఏప్రిల్18.హైదరాబాద్ :**
బిఆర్ఎస్ తరుపున లోక్ సభ కు పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత కెసిఆర్ బి ఫామ్స్ అందజేశారు.. అలాగే ఎన్నికల ప్రచారం, ఇతర కార్యకలాపాల ఖర్చుల కోసం ఒక్కో అభ్యర్థికి రూ.95 లక్షల చెక్ లను కూడా ఇచ్చారు.. తెలంగాణ భవన్లో కేసీఆర్ అధ్యక్షతన నేడు జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ అభ్యర్థులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెసిఆర్ పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఆల్ ద బెస్ట్ చెబుతూ వారిని ఆశీర్వదించారు.. ఈ సమావేశం రెండున్నర గంటల పాటు సాగింది.. లోక్సభ ఎన్నికల్లో ప్రచారం, అనుసరించే వ్యూహంపై గులాబీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ఉద్యమ కాలం నాటి కేసీఆర్ను మళ్లీ చూస్తారని కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుందన్నారు. . కాంగ్రెస్పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైందని,.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. . రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని కోరారు. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.

### ఉదయం పొలం బాట...సాయంత్రం రోడ్ షో

పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి అధినేత కేసీఆర్ సరికొత్త పంథా ఎంచుకున్నట్లు సమాచారం . ఎండిన పంట పొలాలను పరిశీలించడంతో పాటు రోడ్డు షోల్లో పాల్గొనాలని నిర్ణయించారు కెసిఆర్ . ఉదయం 11 గంటల వరకు పొలం బాట.. సాయంత్రం నుండి ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంలో 2-3 చోట్ల రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నట్లు సమాచారం. సిద్దిపేట, వరంగల్లో లక్ష మందితో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ప్లాన్ రూపొందించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానంగా తాను చేపట్టే బస్సు యాత్ర రూట్మ్యాప్పై పార్టీ సభ్యులతో గులాబీ బాస్ చర్చించనున్నారు. అంతకు ముందు భవన్ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి కేసీఆర్ పూలమాల వేశారు. అనంతరం కేసీఆర్ గులాబీ శ్రేణులకు అభివాదం చేస్తూ భవన్లోకి వెళ్లారు. ఇక మాజీ మంత్రులు కెటిఆర్,హరీష్ రావు,శ్రీనివాస్ గౌడ్ , వేముల ప్రశాంతరెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

- నీలం మధు గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- కాట శ్రీనివాస్ గౌడ్




**టీ మీడియా, ఏప్రిల్ 18,మెదక్:**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాటి -రోడ్ ఎస్.వి.ఆర్ గార్డెన్ లో నిర్వహించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి , మాజీ శాసనసభ్యుడు మైనంపల్లి హనుమంతరావు , ఎంపీ అభ్యర్థి నీలం మధు, పటాన్ చెరు అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి శ్యామ్ గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన విధంగానే జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ కూడా పనిచేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచారం సర్పంచ్ జగన్, బొల్లారం కౌన్సిలర్ సునీత మహేందర్, ముత్తంగి గ్రామ గౌతం, వెలిమెల గ్రామ సత్యనారాయణ వారి బృందాలతో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## సివిల్స్ ఫలితాలలో అలిండియా 3వ ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 18, వనపర్తి బ్యూరో :**
ఇటీవల వెలువడిన యుపిఎస్సి ఫలితాల్లో ఆలిండియా 3వ ర్యాంకు సాధించిన. మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకల్ మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన డోనూర్ సురేష్ రెడ్డి మంజుల దంపతుల కూతురు డోనూరు అనన్య రెడ్డి తన మొదటి ప్రయత్నంలోనే మూడవ ర్యాంకు సాధించి పాలమూరు పేరును దేశం మొత్తం తెలిసే విధంగా సివిల్స్ ఫలితాలలో 3 వ ర్యాంక్ సాధించిన అనన్య రెడ్డి కి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి స్వయంగా ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానం చేసి పుష్ప గుచ్చము ఇచ్చి అనన్యకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఇదే విధంగా విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం రైతులను మోసంచేసింది

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**టీ మీడియా, ఏప్రిల్ 18,మల్హర్ రావు :**
గత ప్రభుత్వం తరుగు పేరిట రైతులను మోసం చేసిందని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం పలు ఆలయాలు సందర్శించి మాట్లాడారు. గ్రామ గ్రామాన ప్రజలందరూ కలిసి సీతారాముల కళ్యాణం జరపడం ఆనందదాయకమన్నారు. రామ రాజ్యం రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రైతులకు సంబంధించి రాబోయే కాలంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, వచ్చే ఖరీఫ్ కు సంబంధించిన రైతు సోదరులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా ఆ రైతన్నలకు స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం తరుగు పేరిట రైతులను మోసం చేసిందన్నారు. పూర్తిస్థాయిలో ఎక్కడ కూడా ఒక గింజ కూడా తరుగు పేరిట రైతులను మోసం చేయకుండా కొనుగోలు చేసే విధంగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రెండు మూడు రోజులలో కనీస మద్దతు ధర తో ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతులకు న్యాయం జరిగే విధంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

- కొత్త కళ్యాణ్ రావు

**టీ మీడియా, ఏప్రిల్ 18, చిన్నంబావి:**
చిన్నంబావి మండలం గూడెం గ్రామం లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించారు. అందులో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్త కళ్యాణ్ రావు,పాల్గొని గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కింగ్స్ లెవెన్ జట్టు కు 20000/- నగదు మరియు ట్రోపిని,రెండవ బహుమతి సన్రైజర్స్ జట్టు10000/- నగదు మరియు ట్రోఫీ ని అందజేశారు. క్రీడలకు సహకరించిన కళ్యాణ్ రావు,కి మందడి చిదంబర్ రెడ్డి,లకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గూడెం గ్రామ మాజీ సర్పంచ్ చక్రవర్తి,మాజీ ఉప సర్పంచ్ చిట్టెమ్మ,గ్రామ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ నాయుడు, రాముడు, బిచ్చన్న, వెంకటేశ్వర్ రావు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## నేనున్నా భయపడకండి

### అంబులెన్స్లో వచ్చిన పేషెంట్ను కలిసిన జగన్

**టీ మీడియా, ఏప్రిల్18, రావులపాలెం:**
జననాయకుడికి అడుగడుగునా జన నీరాజనం.. మండుటెండను సైతం లెక్క చేయకుండా అపూర్వ స్వాగతం లభిస్తోంది. మేమంతా సిద్ధం బస్సు యాత్ర 17వ రోజు కూడా విశేష స్పందన లభిస్తోంది. ప్రస్తుతం కడియపులంకకు సీఎం జగన్ యాత్ర చేరుకుంది. ఉదయం తేతలి దగ్గర మొదలైన యాత్ర.. తణుకు, రావులపాలెం మీదుగా కొనసాగుతోంది. రావులపాలెంలో సీఎం జగన్కు అమితాదరణ లభించింది. కిలోమీటర్ల కొద్దీ వీరాభిమానులు బస్ యాత్రలో పాల్గొన్నారు. భారీగా జనం పోటెత్తడంతో జాతీయ రహదారి పూర్తిగా కిక్కిరిసిపోయింది. తండోపతండాలుగా తరలివస్తున్న అభిమానులను పలకరిస్తూ సీఎం జగన్ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో మడికి గ్రామంలో అంబులెన్స్లో వచ్చిన ఓ పేషెంట్ను సీఎం జగన్ కలిశారు. సహాయం కావాలని సీఎంని ఆ పేషెంట్ బంధువులు కోరారు. అవసరమైన సహాయం అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని.. మరింత సహాయం కావాలని బాధితులు సీఎంను కోరగా.. సీఎం సానుకూలంగా స్పందించి సాయం చేస్తానని హామీ ఇచ్చారు.



## పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

**టీ మీడియా,ఏప్రిల్ 18, పటాన్చెరువు:**
నియోజకవర్గంపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామచంద్రపురం పట్టణంలోని ఎస్.వి.ఆర్ గార్డెన్స్'లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గారితో కలిసి నిర్వహించిన సమావేశానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ , వైస్ ఎంపీపీ రమేష్ బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లు గోపాలమ్మ రాధా చంద్రయ్య మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి , కృష్ణ , మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి , సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రాజు వెంకటయ్య చక్రపాణి భాస్కర్ శంకర్ , జెక్కి వెంకటేష్ , బషీర్ , ఇమ్రాన్ , శ్రీను , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.